# వాస్తవం

ఆదివారం 25.10.2026

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


# ఎవరు జర్నలిస్టులు? ఎవరికి ఇళ్ల స్థలాలు?




## ప్రభుత్వం వద్ద ప్రామాణికం ఉందా?

అసలు రాష్ట్రంలో ఎంత మంది పాత్రికేయులు ఉన్నారు?

అక్రిడేషన్ ఉన్నవారు ఎంతమంది?

ఇళ్ల స్థలాలు రాష్ట్రంలో ఉన్న మొత్తం జర్నలిస్టులకు ఇస్తారా?హైదరాబాద్‌కే పరిమితం చేస్తారా?

అక్రిడేషన్ ఉన్నవారే అర్హులా?..నిజమైన సీనియర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తారా?

అక్రిడేషనే ప్రామాణికం అయితే సగం అక్రిడేషన్లు నాన్ జర్నలిస్టుల చేతిలోనే

జర్నలిస్టులంటే కార్పోరేట్ మీడియాల్లో పనిచేసేవారేనా?

చిన్న పత్రికలు లెక్కలో ఉంటాయా?

రెండు మూడుసార్లు ఇళ్ల జాగలు తీసుకున్నవారి సంగతి ఏంది?

పూర్తి విచారణకు నిష్పక్షపాత కమిటీ వేస్తారా?

జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల జాగలంటూ మంత్రి పొంగులేటి ప్రకటన ఉత్తుత్తిదేనా?

వివరాలు.. ..10లో..

# ఫలించని చి‘వరి’ యత్నం

- నీరు అందక ఎండిన వరి
- దిక్కుతోచని స్థితిలో రైతులు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీరు అందక ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆవే దనకు గురవుతున్నారు. సిద్దిపేట జిల్లా హు స్నాబాద్ మం డలం పొట్లపల్లి గ్రామ శివారులో గుండేలి సంపత్, బోయిని లక్ష్మణ్ ఇరువురు ఖరీఫ్ సీజన్‌లో చెరో రెండు ఎకరాలు వరి వేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసి, కలుపు తీసి, ఎరు వులు వేశారు. చివరికి వరి పొట్ట దశకు చేరుకోగానే నీరు అందక వేసిన వరి పంట కళ్ళముందే ఎండి పోతుండడంతో మనోవే దనకు గురయ్యారు.

**వాస్తవం : హుస్నాబాద్ :**

ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీరు అందక ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆవే దనకు గురవుతున్నారు. సిద్ధిపేట జిల్లా హు స్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామ శివారులో గుండేలి సంపత్, బోయిని లక్ష్మణ్ ఇరువురు ఖరీఫ్ సీజన్‌లో చెరో రెండు ఎకరాలు వరి వేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసి, కలుపు తీసి, ఎరు వులు వేశారు. చివరికి వరి పొట్ట దశకు చేరుకోగానే నీరు అందక వేసిన వరి పంట కళ్ళముందే ఎండి పోతుండడంతో మనోవేదనకు గురయ్యారు. పంటను కాపాడుకునేందుకు రైతులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించకపోవడంతో చేసే దేమీ లేక వరి పంటను పశువులకు మేతగా వదిలేశారు. పచ్చగా కళకళలాడాల్సిన వరి.. నీరు అందక ఎండిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసా యం పైన ఆధారపడి జీవించే తమ కు పంట నష్టం తీవ్ర భారంగా మారిందని రైతులు చెప్పారు. సంబంధిత అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి తమకు న్యా యం చేయాలని కోరుతు ప్రభుత్వం ఎలాగైనా తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# నేనే బ్రాండ్ అంబాసిడర్




- రక్షణ రంగానికి తెలంగాణ సురక్షితం
- మీ పెట్టుబడులు రెండింతలు చేయండి...
- పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

09

# 23 దేశాలను చుట్టి మణిపూర్‌కు తిరిగొచ్చిన అమూర్ ఫాల్కన్స్

**ఢిల్లీ:** కొన్ని వేల కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత రెండు అమూర్ ఫాల్కన్ బర్డ్స్ సురక్షితంగా మణి పూర్‌కు తిరిగొచ్చాయి. ‘అపపాంగ్’, ‘అలాంగ్’ అని పేరుపెట్టిన ఈ పక్షులు తమ వార్షిక వలస ప్రయాణం లో భాగంగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని 23 దేశాల ను చుట్టి వచ్చాయని కేంద్ర పర్యావరణశాఖ మంత్రి భూపేందర్ యాదవ్ శనివారం ప్రకటించారు. ఈశాన్య చైనాలోని తమ సంతానోత్పత్తి కేంద్రాల నుంచి బయలు దేరిన 11 రోజుల తర్వాత ఇవి మణిపూర్‌లో వాలాయి. 2025 నవంబర్‌లో ‘వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండి యా’ శాస్త్రవేత్తలు ఈ రెండు పక్షులకు శాటిలైట్ ట్యా గ్‌లు అమర్చి విడిచిపెట్టారు. అప్పటి నుంచి వాటి ప్ర యాణ మార్గాన్ని నిరంతరం గమనించారు. సరిగ్గా ఏడా ది తర్వాత అవి మళ్లీ మణిపూర్‌కు తిరిగి రావడం తో ఈ ట్రాకింగ్ సైకిల్ విజయవంతంగా పూర్తయింది. ఫాల్కన్ పక్షుల తిరిగిరాకతో పక్షి ప్రేమికులు, పర్యా వరణవేత్తలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఈ పక్షులు మణిపూర్‌లోని తమెంగ్‌లాంగ్ జిల్లా పర్వత ప్రాంతాల్లో రెండు నుంచి మూడు వారాలపాటు ఉంటాయి. ఈ సమయంలో ఇక్కడి చెద పురుగులను ఆహారంగా తీసు కుని, తమ తదుపరి సుదీర్ఘ ప్రయాణానికి అవసరమైన శక్తి కోసం శరీరంలో కొవ్వును నిల్వ చేసుకుంటాయి. ఇక్కడ విశ్రాంతి తీసుకున్న తర్వాత తమ వలస ప్రయా ణంలో అత్యంత కఠినమైన దశను ప్రారంభిస్తాయి. తదు పరి మజిలీగా ఇవి సోమాలియాకు బయలుదేరతాయి. అందుకోసం దాదాపు 6,000 కిలోమీటర్ల దూరం ఎక్క డా ఆగకుండా ప్రయాణిస్తాయి. ఈ ప్రయాణంలో అరేబియా సముద్రంపై సుమారు 3,000 కిలోమీటర్ల దూరం అవిశ్రాంతంగా ఎగరాల్సి ఉంటుంది. అమూర్ ఫాల్కన్లు ఈశాన్య ఆసియాలో సంతానోత్పత్తి చేసి శీతా కాలంలో ఆఫ్రికాకు వలస వెళతాయి. ఈ క్రమంలో ఈశాన్య భారతదేశం వాటికి కీలకమైన విశ్రాంతి



కేంద్రంగా ఉన్నది. ఏటా తమ ప్రాంతానికి వచ్చే ఈ అ తిథులను స్థానిక సమాజాలు ఎంతో ప్రేమగా చూసు కుంటూ, వాటి సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాగా, ఈ శాటిలైట్ ట్రాకింగ్ ద్వారా వాటి ప్రయాణ మార్గాలు, అద్భుతమైన సహనశక్తిపై శాస్త్రవేత్తలకు విలు వైన సమాచారం అందుతున్నది.

# కివీస్‌తో రెండో టీ20.. తెలుగు కుర్రాళ్లు అదుర్స్

## భారత్ అద్భుత విజయం




**ఢిల్లీ :** క్రిస్ట్‌చర్చ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధిం చింది. ఉత్కంఠ పోరులో తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ (51), నితీశ్ కుమార్ రెడ్డి(26) జట్టును విజయ తీరాల కు చేర్చారు. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. 181 పరుగుల లక్ష్యంతో బరి లోకి దిగిన భారత్.. 6 వికెట్లు కోల్పోయి ఒక బంతి మి గిలి ఉండగానే ఆటను ముగించింది.ఛేదనలో భారత టాపార్డర్ బ్యాటర్లు పూర్తిగా తడబడ్డారు. సంజు శాంసన్ (14), వైభవ్ సూర్యవంశీ(4), శ్రేయస్ అయ్యర్(7), అక్షర్ పటేల్(11) విఫలమయ్యారు. అభిషేక్ శర్మ(27), నమన్ ధీర్(31) పర్వాలేదనిపించారు. ఆఖరిలో వచ్చిన తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి జట్టును గాడిలోకి తీసుకొచ్చారు. ఏడో వికెట్‌కు 30 బంతుల్లోనే 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆది నుంచి కట్టుదిట్టంగా బౌలింగ్ వేసిన కివీస్.. ఆఖరిలో తేలిపో యింది. ఫలితంగా భారత్ పోరాడి గెలిచింది. న్యూజి లాండ్ బౌలర్లలో కెప్టెన్ శాంట్నర్ 4 వికెట్లతో చెలరేగగా, డఫీ, స్మిత్ చెరొక వికెట్ పడగొట్టారు.తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్(70), జాకబ్స్(58) హాఫ్ సెంచరీలు చేశారు. మిగతా బ్యాట ర్లంతా స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరారు. ఓపెనర్ టిమ్ సీఫర్ట్(7), ఫిన్ అలెన్(16), డారెల్ మిచెల్(6), మిచెల్ శాంట్నర్(4ని), బ్రేస్‌వెల్(10) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 2, భువనేశ్వర్ కుమార్, ప్రిన్స్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి తలొక వికెట్ పడగొట్టారు.

# సూపర్ ఎల్‌నినో ముప్పు

**నీటిని పొదుపుగా వాడండి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం, అక్టోబర్ 24:** సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కార ణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలి పారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాల ని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో (మిగతా 9లో..)

# ఆరెకటికల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం

**ఆరెకటికల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాలకార్ శ్రీనివాస్**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

తెలంగాణ ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర ఆరెకటికల సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27న మధ్యాహ్నం 1 గంటకు హైదరా బాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆరెకటికల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించనున్నట్లు ఆరెకటికల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాలకార్ శ్రీనివాస్ తెలిపా రు. ఆరెకటికల సామాజిక, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు, మాంస విక్రయదారులకు ఉచిత విద్యుత్, ఆరెకటిక కులాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చ డం, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లలో త మ వాటా సాధించడం, మాంస వృత్తిదా రులకు 50 ఏళ్లకే పింఛన్ అందించడం వం టి ప్రధాన డిమాండ్లపై ఆరెకటికలు పూర్వ కాలం నుండి సారా వ్యాపారంగా చేస్తూ బోటి చాకున మాంసం అమ్ముతూ జీవనం సాగిస్తుండేవారు. రాను రాను కనుమరు గవడంతో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి మద్యపానంలో 30 శాతం రిజర్వేషన్ కల్పి స్తూ జీవో ఇవ్వాలని అభివృద్ధి సంఘం ఉపా ధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. సమావేశంలో ఈ అంశాలను చర్చించను న్నట్లు తెలిపారు. అలాగే ఆరెకటికలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలులో ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్ కార్యా చరణపై నాయకులు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ జిల్లాల నాయకులు, మహిళా ఆరెకటిక సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు హాజరుకానున్నట్లు తెలి



పారు. రాబోయే రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అంశంపై కూడా చర్చ జరగనున్నట్లు వెల్ల డించారు. ఆరెకటికల హక్కులు, సంక్షే మం కోసం నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మిర్యాల కార్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# జిడికె ఓసి-5 సరికొత్త రికార్డు

**ఒకే రోజు 13,681 టన్నుల బొగ్గు డిస్పాచ్.. లక్ష్యాన్ని మించి ఉత్పత్తి**




**వాస్తవం : గోదావరిఖని**

సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధిలోని జిడికె ఓసి-5 గని బొగ్గు డిస్పాచ్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. శుక్రవారం (23-10-2026) రోజున 9,666 టన్నుల బొగ్గు డిస్పాచ్ లక్ష్యానికి గా ను ఏకంగా 13,681 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి సత్తా చాటిం ది. నిర్దేశిత లక్ష్యాన్ని మించి బొగ్గు డిస్పాచ్ చేయడం పట్ల గని అధి కారులు కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. గని అధికారులు పర్యవే క్షకులు కార్మికులు కాంట్రాక్టు సిబ్బంది సమష్టి కృషి సమన్వ యం తోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి డికె ఓసి-5 ప్రాజెక్ట్ ఆఫీసర్ డి రమేష్ స్టాటర్ మేనేజర్ రమేష్ బాబు యాక్టింగ్ మేనేజర్ గంధం రాములు ఏఐటీయూసీ ఫిట్ సెక్ర టరీ గుర్రం ప్రభుదాన్‌తో పాటు సూపర్‌వైజర్లు కార్మికులు, కాంట్రా క్టు సిబ్బంది యూనియన్ నాయకులు అధికారులను రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

**వార్షిక లక్ష్యాల సాధనకు సమష్టి కృషి చేయాలి**

జిడికె ఓసి-5 సాధించిన ఈ రికార్డు సింగరేణి సంస్థలోని ఇతర గ నులకు స్ఫూర్తిదాయకమని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు ఇదే స్ఫూ ర్తితో అన్ని గనుల్లో అధికారులు కార్మికులు సమన్వయంతో పని చేసి నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. స ంస్థ అభివృద్ధిలో కార్మికుల కృషి, అంకితభావం కీలకమని తెలిపారు.

# రబీలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పా పూర్ గ్రామంలో రబీ సీజన్‌లో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదే శాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామాల వారీగా ఇ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవ సాయ అధికారి రాజశేఖర్ తెలిపారు. ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రాబోయే రబీ సీజన్‌లో నీటి వినియోగం తక్కువగా ఉండే మొక్కజొన్న, పెసర, రాగులు, సజ్జలు వంటి ఆరు తడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. గ్రామ సభలకు రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వం సూచిస్తున్న పం టల సాగుపై అవగాహన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఎల్లేందుల గీతాంజలిశ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈ ఓలు అనూష, ముకుంద్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# భైంసా బస్టాండ్‌లో సమస్యల రాజ్యం

**వాస్తవం : నిర్మల్**

ఆదాయం ఆర్జించడంలో ముందంజ.. సౌకర్యాల కల్పనలో మాత్రం పూర్తిగా వెనుకడుగు. నిత్యం వేలాది మంది ప్రయాణికులతో రద్దీగా ఉండే నిర్మ ల్ జిల్లాలోని ప్రధాన రవాణా కేంద్రం భైంసా బస్టాండ్ ప్రస్తుత దుస్థితి ఇది. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపులేమి వెరసి ప్రయాణికులకు శాపంగా మారింది. బస్టాండ్‌కు వస్తే చాలు కనీస వసతులు లేక ప్రయాణికులు నరకం చూస్తున్నారు.

**బాత్రూంల దుస్థితి.. మహిళల అవస్థలు వర్ణనాతీతం**

బస్టాండ్‌లో ఉన్న శౌచాలయాలు (టాయిలెట్లు) అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. నిర్వ హణ పూర్తిగా లోపించడంతో లోపలికి వెళ్లలే నంతగా దుర్వాసన వస్తోంది. నీటి వసతి సరిగ్గా లేకపోవడం, క్రమం తప్పకుండా శుభ్రం చేయక పోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నా యి. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్న పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, అనేకమంది ఇన్ఫెక్షన్ల బారినపడు తున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హోటళ్ల పక్కనే పందుల సంచారం**

బస్టాండ్ ఆవరణలోని హోటళ్లు, తినుబండారాల దుకాణాల పక్కనే మురుగునీరు నిలిచిపోయి, డ్రైనే జీలు సరిగ్గా లేకపోవడంతో పందుల సంచారం విపరీతంగా పెరిగిపోయింది. ప్రయాణికులు ఆహా రం తినే హోటళ్ల పరిసరాల్లోనే పందులు తిరుగు తుండటం పారిశుద్ధ్య లోపానికి అద్దం పడుతోంది. ఈ అపరిశుభ్ర వాతావరణం వల్ల ఈగలు, దోమ లు ముసురుతూ అంటువ్యాధులు ప్రబలే ప్రమా దం పొంచి ఉంది. హోటల్ నిర్వాహకులు సైతం వ్యర్థాలను రోడ్డుపైనే పడేస్తుండటం, మున్సిపల్ సిబ్బంది వాటిని సకాలంలో తొలగించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మండిపడుతున్నారు.

**సరైన సమయానికి బస్సులు లేవు..**
**గంటల తరబడి నిరీక్షణ**

ప్రయాణికులకు మరో ప్రధాన సమస్య బస్సుల రాకపోకలు. టైం టేబుల్ ప్రకారం బస్సులు అం దుబాటులో ఉండటం లేదనే విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు, చుట్టుపక్కల మండలాలకు వెళ్లే బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో పాఠశాలలు, కాలే జీలకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యో గులు గంటల తరబడి ప్లాట్‌ఫారమ్‌లపైనే వేచి చూడాల్సి వస్తోంది. సుదూర ప్రాంతాల సర్వీసులు సైతం ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణి కులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు.

**పేరుకే ఉచిత పథకం**
**బస్సు ఆపకపోతే గమ్యస్థానానికి చేరేదెలా**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం మహి ళలకు ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలుస్తోంది. అ యితే, ఇదే పథకం ఇప్పుడు వారికి సరికొత్త ప్ర యాణ కష్టాలను తెచ్చిపెడుతోంది. బస్టాండ్‌లు, పల్లెటూరి స్టేజీల వద్ద మహిళా ప్రయాణికులు గుంపులుగా కనిపిస్తే చాలు.. కొన్ని ఆర్టీసీ బస్సులు అసలు ఆపకుండానే వేగంగా దూసుకెళ్తున్నాయి. దీంతో గమ్యస్థానాలకు వెళ్లాల్సిన మహిళలు, విద్యార్థినులు గంటల తరబడి రోడ్లపైనే వేచి చూడాల్సి వస్తోంది.




**ప్రయాణీకుల డిమాండ్**

ఆర్టీసీ ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తున్నా, ప్రయాణికుల కనీస అవసరాలను పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, భైంసా మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి:

- బస్టాండ్ బాత్రూంలను యుద్ధప్రాతిపదికన ఆధునీకరించి నిరంతరం నీటి సరఫరా జరిగేలా చూడాలి.
- ఆవరణలో పందుల సంచారానికి అడ్డుకట్ట వేసి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి.
- ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులను పెంచి, సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వాస్తవం



# రైతు వెళ్లిపోతున్నడు..

**దేశ వెన్నుముకకు వెన్నుపోటు దారులు ఎందరో..**



**దుర్గం వెంకటస్వామి**
వాస్తవం : కాసిపేట

దేశంలోని ప్రతి మనిషికి ప్రతిరోజు మూడు పూటల నాలుగు వేళ్ళు నోట్లోకి వెళుతున్నాయంటే దానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో రైతులే కారణం. అనునిత్యం కోట్లాదిమంది ఆకలి తీరుస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రైతు నేడు అనేక సమస్యల వలయంలో చిక్కుకొని దగాపడ్డాడు. నేడు ఒక సాధారణ రైతు కన్నీరు పెట్టని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. దీనికి గల అసలు కారణం దేశ వెన్నుముక అని పిలువబడే రైతుకు వెన్నుపోటుదారులే అని చెప్పవచ్చు. అయితే ఆ వెన్నుపోటు దారులు అటు ప్రకృతి అయి ఉండొచ్చు, లేదా ఇటు సమాజం, ప్రభుత్వం అయి ఉండొచ్చు.

నేడు ఒక సాధారణ రైతు పంట పండించాలంటే పురిటి నొప్పుల కంటే ఎక్కువ బాధను భరించవలసి వస్తుంది అనేది ఈ సమాజంలో ఒక నమ్మలేని నిజం. ఇక రైతు జీవితంలోకి అడుగుపెడితే జూన్ వచ్చిందంటే చాలు రైతు ఎండనక వాననక భూమిని చదును చేసి, దుక్కి దున్ని,నీరు పోసి, నారు పెట్టి, భూమిని సింగారిస్తాడు. తీరా.. పంటలు వేసే సమయానికి అటు అతివృష్టి ఉన్న లేదా ఇటు అనావృష్టి ఏర్పడ్డా,భారం పుడమి తల్లి మీద వేసి భూమాత తమని మోసం చేయదు అనే భరోసాతో వ్యవసాయం మొదలుపెడతారు. తీరా విత్తనాలు వేసినాక సమయం చూసి ప్రకృతి ప్రకోపించి వరుణదేవుడు రైతుకి ముఖం చాటు వేస్తాడు, రైతుని మొట్టమొదటగా వెన్నుపోటు పొడిచేది వరుణ దేవుడే.. ఆరుద్రలో వేయవలసినటువంటి విత్తనాలు తొలకరి జల్లు లేక వేచి చూసే సమయం లేక ఏమి చేయాలో తెలియని పరిస్థితులలో దున్నిన దుక్కిలోనే రైతులు విత్తనాలు వేస్తారు. వర్షాభావ పరిస్థితుల వలన వర్షపు చుక్క భూమి మీద పడక భూమిలో విత్తిన విత్తనాలను పక్షులు తిని రైతును మరొకసారి వెన్నుపోటు పొడుస్తాయి. కొన్ని విత్తనాలను పక్షులు తినగా, మరికొన్ని నాసిరకం విత్తనాలు మొలవక, రైతుని నిస్సహాయున్ని చేసి కంటతడి పెట్టిస్తాయి.

ఒక వైపు ప్రకృతి రైతుపై కక్ష్య ఇలా సాధిస్తుంటే, మరొకవైపు పెట్టుబడుల భారం రైతుని ఊపిరి సల్పకుండా చేస్తుంది. విపరీతంగా పెరిగిన విత్తనాల ధరలు, ఎరువుల ధరలు, పురుగుల మందుల ధరలు, రైతుకి తలకు మించిన భారంగా మారుతాయి. ఇలా ఆరుగాలం నానా కష్టాలు పడి పండించిన పంటను కోద్దామంటే సమయానికి కూలీలు దొరకక పండిన ప్రతి పంట చెట్టు మీదనే ఎండిపోయి ప్రతి బరువు తగ్గి రైతుకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయి. ఇక ఇంతవరకు నిద్రలో ఉన్న వరుణ దేవుడు ఇది తెలుసుకుని హుటాహుటిన లేచి ప్రచండ గాలులతో విజృంభించి చేతికందిన పంటని సర్వనాశనం చేసే పనిలో పడతాడు. ఇక ఆపై కూలీల జాడకు వెలితే కిలో ప్రతి తీస్తే 20 నుంచి 25 రూపాయలు ఇస్తేనే కూలికి వస్తాం, లేకపోతే లేదు అని డిమాండ్ చేస్తారు. ఇక ఉపేక్షిస్తే ఆ కాస్త పంట కూడా చేతికి రాదు అనే ఉద్దేశంతో కూలీలు ఎంత డిమాండ్ చేస్తే అంతకు ఒప్పుకొని రైతులు సగానికి నష్టపోయి ప్రతిని ఏరిస్తారు, వరిని కోయిస్తారు. ఇక ఇవన్నీ దాటుకుని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మడానికి మార్కెట్ కి తీసుకువెళ్తే అక్కడ దళారులు రైతుని నిలువునా ముంచుతారు. సరే ప్రభుత్వమేమైనా ఆదుకుంటుందా..



అంటే!ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధర చాలా సార్లు రైతు పెట్టుబడికి కూడా సరిపోవడం లేదు. ఇక తెచ్చిన అప్పుల బాధలు తాళలేక పంటను నిలువ చేసే సామర్థ్యం తమ దగ్గర లేక, గిట్టుబాటు ధర లేకపోయినా పంటను నష్టానికే అమ్మవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ఇక పంటను అమ్మగా వచ్చిన డబ్బులను బ్యాంకులలో మరియు గ్రామాలలోని వడ్డీ వ్యాపారుల దగ్గర తెచ్చిన అప్పులకు వడ్డీకే సరిపోయితాయి. ఇక రైతు కంట్లో కన్నీళ్లు మాత్రమే మిగులుతాయి. మరి ఇంత జరిగినా తట్టుకొని నిలబడదామంటే రైతు అంటే సమాజంలో కనీస గౌరవం లేదు, ముందు చూస్తే అప్పులు వెనుక చూస్తే అవమానాలు తప్ప.ఇవన్నీ తాళలేక రైతు ఒక గట్టి నిర్ణయం తీసుకుందామనుకుంటే,అయితే ఆత్మహత్య లేకపోతే వలస కూలీ, ఇవి రెండే రైతు ముందున్న గమ్యాలు. అందుకే రైతు అటు రైతుగా బ్రతకలేక ఇటు కూలిగా చావలేక రైతు జీవితం నుంచి వెళ్ళిపోతున్నాడు. ఇకనైనా సమాజం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం రైతుల యొక్క కష్టాలను వారి బాధలను సునిశితంగా పరిశీలించి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, దళారీ వ్యవస్థ ను నిర్మూలించి నీటిపారుదల వ్యవస్థను పటిష్టం చేసి పంటలకు ఉచిత బీమా కల్పిస్తేనే రైతు అనేవాడు భారతదేశంలో బ్రతకగలుగుతాడు, లేదు అంటే దేశంలోని రైతులు రైతు జీవితానికి కన్నీటి వీడ్కోలు ఇవ్వక తప్పదు.

---

**పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో ఆ.. రాజకీయ పార్టీలో అంతర్గత రాజకీయాలు హాట్‌టాపిక్‌గా మారుతున్నాయా..? పార్టీలో ముగ్గురు నాయకుల చుట్టూ నే రాజకీయాలు తిరుగుతున్నాయా..? ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పార్టీ అధిష్ఠానం దృష్టికి ఫిర్యాదులు తీసుకెళ్తున్నారా..? నాయకుల మధ్య ఆధిపత్య పోరు పార్టీ కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తోందా..? ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాల్లో ఇలాంటి ప్రశ్నలు చర్చకు వస్తున్నాయి.పార్టీ బలోపేతం కోసం ప్రతీ నాయకుడు ప్రతీ కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు తెరపైకి వస్తే క్షేత్ర స్థాయిలో పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.**

# ఆ పార్టీలో ముగ్గురేనా..?

**మిగతా నాయకుల పరిస్థితి ఏంటి?**

**ఒకరిపై ఒకరు విమర్శలు..**

**అధిష్ఠానానికి ఫిర్యాదులు..**

**కార్యకర్తల్లో గుబులు!**

**సీనియర్లకు ప్రాధాన్యత ఉందా..?**

**పార్టీ భవిష్యత్తుపై రాజకీయ వర్గాల్లో చర్చ!**

(దాసరి వెంకట్ )
వాస్తవం : గోదావరిఖని :

ఆ పార్టీలో అంతర్గత రాజకీయాలు హాట్‌టాపిక్‌గా మారుతున్నాయా..? పార్టీలో ముగ్గురు నాయకుల చుట్టూనే రాజకీయాలు తిరుగుతున్నాయా..? ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పార్టీ అధిష్ఠానం దృష్టికి ఫిర్యాదులు తీసుకెళ్తున్నారా..? నాయకుల మధ్య ఆధిపత్య పోరు పార్టీ కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తోందా..? ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాల్లో ఇలాంటి ప్రశ్నలు చర్చకు వస్తున్నాయి.పార్టీ బలోపేతం కోసం ప్రతీ నాయకుడు ప్రతీ కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు తెరపైకి వస్తే క్షేత్ర స్థాయిలో పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పార్టీ కార్యక్రమాలు రాజకీయ నిర్ణయాలు నాయకత్వ ప్రాధాన్యత వంటి అంశాల్లో కొందరికే ప్రాధాన్యత లభిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంలో పార్టీ నాయకత్వం అధికారికంగా ఏమైనా స్పష్టత ఇచ్చిందా అన్నది పరిశీలించాల్సి ఉంది.

**అధిష్ఠానానికి ఫిర్యాదులు..**
**కార్యకర్తల్లో గుబులు!**

పార్టీలో అంతర్గత విభేదాలు ఉంటే వాటిని అంతర్గతంగానే పరిష్కరించుకోవడం నాయకత్వ బాధ్యత. కానీ, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం అధిష్ఠానం వద్ద తమ వాదన వినిపించేందుకు ప్రయత్నించడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటే వాటి ప్రభావం పార్టీ శ్రేణులపై పడే అవకాశం ఉంది. నాయకుల మధ్య సమన్వయం లేకపోతే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎవరికి మద్దతుగా నిలవాలి? ఎవరి మాట వినాలి? అనే సందిగ్ధం నెలకొంది.

**సీనియర్లకు ప్రాధాన్యత ఎక్కడ..?**

ఏ రాజకీయ పార్టీకైనా సీనియర్ నాయకులు బలం. పార్టీ కష్టకాలంలో పనిచేసినవారు ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నవారు సంస్థాగత నిర్మాణానికి కృషి చేసినవారికి తగిన గుర్తింపు లభించాలనే అభిప్రాయం సహజం. కొత్త నాయకత్వానికి అవకాశాలు కల్పిస్తూనే సీనియర్ల అనుభవాన్ని ఉపయోగించుకోవడం కూడా అంతే ముఖ్యం. ఈ రెండింటి మధ్య సమతుల్యత లోపిస్తే అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది.

**పార్టీ బలోపేతం ముఖ్యమా..?**
**వ్యక్తిగత ఆధిపత్యమే ముఖ్యమా..?**

రాజకీయాల్లో విభేదాలు సహజమే అయితే అవి పార్టీ ప్రయోజనాలను



దెబ్బతీసే స్థాయికి చేరకుండా చూడాల్సిన బాధ్యత నాయకులపై ఉంటుంది. వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలపై పోరాటం ప్రభుత్వ పథకాల ప్రచారం స్థానిక సమస్యల పరిష్కారం కొత్త కార్యకర్తల చేరికలు వంటి అంశాలపై దృష్టి సారిస్తే పార్టీకి ప్రయోజనం చేకూరుతుంది.ముఖ్యంగా నాయకుల మధ్య సమన్వయం, సీనియర్లకు గౌరవం, యువతకు అవకాశాలు, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు, వంటి అంశాలపై అధిష్ఠానం స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముగ్గురు నాయకుల మధ్య రాజకీయమే పార్టీ రాజకీయమా..? లేక కార్యకర్తల కష్టానికి కూడా గుర్తింపు ఉంటుందా..? అన్న ప్రశ్నలకు పార్టీ నాయకత్వం ఎలాంటి సమాధానం ఇస్తుందో వేచి చూడాలి. నియోజ వర్గంలో పార్టీ కార్యకలాపాల్లో స్పీడ్ పెంచుతారా? లేక బ్రేక్‌లు ఒకరి కొకరు బ్రేకులు వేసుకుం టారా? అన్నది తేలాల్సి ఉంది.



## రైతులకు అందుబాటులోకి

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం

### కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్

**వాస్తవం : మనోహరాబాద్:**

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించేందుకు వీలుగా మండల కేంద్రమైన మనోహ రాబాద్‌లో ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారం భించారు. ఈ కేంద్రం ద్వారా రైతుల నుంచి ధాన్యం కొను గో లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తమ పంటను కొనుగోలు కేం ద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయిం చుకోవా లని సూచించారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసు కోవాలని సూచించారు.రైతులు ప్రైవేటు వ్యాపారులపై ఆధార పడకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొ నుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలు పునిచ్చారు.రైతులకు ప్రయోజనం చేకూరేలా కొనుగోలు కేం ద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఐకేపీ సిబ్బంది,నాయకులు,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.




## మహనీయుల విగ్రహాలకు

# అడ్డంగా బ్యానర్లు కడితే సహించేది లేదు

### విగ్రహాలకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్, జాగ్జీవన్ రామ్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి

### అధికారులకు సామాజిక ఉద్యమ నాయకుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ డిమాండ్

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ:**

గాజులరామారం గ్రామ చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ముందు రాజకీయ నాయకుల ప్రచార బ్యానర్లు, ఇతర ప్రకటనల బ్యానర్లు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సామాజిక ఉద్యమ నాయకుడు ముత్యపాగ శ్రీశైలం మాదిగ అన్నారు.మహనీయుల విగ్రహాలు సమాజా నికి స్ఫూర్తి ప్రదాతలని, వారి ఆశయాలు భావితరాలకు మా ర్గదర్శకాలని పేర్కొన్నారు. అటువంటి మహనీయుల విగ్రహా లకు అడ్డంగా బ్యానర్లు ఏర్పాటు చేయడం, వాటి వల్ల విగ్ర హాలకు నష్టం కలిగింది అంబేద్కర్ విగ్రహానికి చేయి విరిగిన పట్టించుకునే నాధుడు లేకాపోవడం బాధాకరమన్నార. రాజకీ య ప్రచారాలు, వ్యక్తిగత ప్రకటనల కోసం మహనీయుల విగ్రహాల గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించడం తగదని హితవు పలికారు. ఈ అంశంపై ఇప్పటికే జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తనకు తెలిసిన వివరాల ప్రకారం పేర్కొంటూ, సం బంధిత అధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందిం చాలని డిమాండ్ చేశారు. విగ్రహాలకు నష్టం కలిగించిన



వారిని గుర్తించి, విచారణ జరిపి, నేరం రుజువైన పక్షంలో వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు. ఇకపై గాజులరామారం చౌరస్తాలోనే కాకుండా, ఎక్కడా మహనీయుల విగ్రహాలకు అడ్డంగా లేదా వాటికి నష్టం కలి గించే విధంగా అనుమతులు లేని బ్యానర్లు ఏర్పాటు చేయ కుండా అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీ సుకోవడంతో పాటు, విగ్రహాలకు రక్షణ కల్పించేందుకు శాశ్వ త చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహనీయుల విగ్ర హాల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ముత్యపాగ శ్రీశైలం మాదిగ కోరారు.



## ప్రశాంతంగా ముగిసిన అసిస్టెంట్ సైంటిస్టు అనలిస్టు పరీక్ష

**వాస్తవం : రామగిరి:**

తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ సైంటిస్టు అనలిస్టు రిక్రూట్ మెంట్ పరీక్ష పోలీసు భారీ బందోబస్తు నడుమ శనివారం ప్రశాంతంగా ముగిసింది. రెండు సెషన్స్‌లలో నిర్వహించిన పరీక్షకు 100 మంది అభ్య ర్థులకు గాను 62 మంది హజరైనారని, 38 మంది గైర్హాజరై నట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ తెలిపారు. ఇద్దరు అ భ్యర్థులు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పరీక్ష రాసేం దుకు పోలీసులు అనుమతించలేదు. పరీక్ష జరుగుతున్న తీరు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం పోలీస్ కమి షనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి, ఎమ్మార్వో పి. సుమన్ పరిశీలించారు. గోదావరిఖని ఏసిపి మ డత రమేష్,మంథని సిఐ బుద్దె స్వామి,రామగిరి ఎస్ఐ టి. శ్రీ నివాస్,మహిళా ఎస్ఐ. స్రవంతి ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# నాణ్యతలేని ‘నాకాఫ్’ సంస్థ మాకొద్దు

### అడిషనల్ కలెక్టర్‌కి బచ్చలి ప్రవీణ్ కుమార్ వినతి



**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు ‘నాకాఫ్’ సంస్థ ద్వారా కేజీబీవీ,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ గు రుకులాల విద్యార్థులకు సరుకులు సరఫరా చేస్తున్నారు. అయి తే, నాణ్యత లేని సరుకులను సరఫరా చేయడం వల్ల, విద్యా ర్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థి నేత బచ్చలి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. విద్యార్థులకు అందిం చాల్సిన 30 రకాల సరుకులకు బదులుగా, కేవలం 15 రకా ల సరుకులను మాత్రమే అందిస్తున్నారని, సరుకుల లో నాణ్య త లేని కారణంగా.. హాస్టల్ వార్డెన్లు ,హెచ్ఎంలు తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. సరుకులు పుచ్చులు పట్టడం, సరుకులలో పురుగులు ఉండటం వంటి సమస్యలు కూడా నిత్యం తారస పడుతున్నాయి. ఇలాంటి సరుకులను వినియోగించడం వల్ల ,విద్యార్థుల ఆరో గ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సరుకుల నాణ్యత పై సమగ్ర విచారణ నిర్వహించి. సరుకుల పంపిణీలో జరుగు తున్న అవకతవకల పై తగిన చర్యలు తీసుకోవా లన్నారు. ప్రస్తుత నాకాఫ్ సంస్థ టెండర్‌ను రద్దు చేసి, కొత్త టెండర్లను పిలవాలి. నాణ్యమైన సరుకులను సరఫరా చేసే సంస్థకు మాత్రమే బాధ్యతలు అప్పగించాలన్నారు.



# ఉత్తమ వైద్య సేవలతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

**సామాజిక సేవలో భాగంగా**
**కొందరికైనా ఉచిత వైద్యం చేయాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా వైట్ కోట్ సెర్మనీ**
**హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వైద్య కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు డాక్టర్లుగా ఉత్తమ వైద్య సేవలు అందించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ శనివారం నిర్వహించగా, ముఖ్య అతి థిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పలువురు వైద్య వి ద్యార్థులకు వైట్ కోట్‌లు అందజేసి అభినం దించారు. అనంతరం నిర్వాహకులు జిల్లా కలెక్టర్, ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ మాట్లాడుతూ.... సమాజంలో వైద్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. వైద్య విద్య అభ్యసించేందుకు చాలా కష్ట పడాల్సి ఉంటుందని, నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే





ఈ అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి విజయం వెనుక వారి తల్లిదండ్రుల శ్రమ, ప్రోత్సాహం ఉం టుందని పేర్కొన్నారు. వైద్యుల సేవలు చాలా కీలకమని స్పష్టం చేశారు. గర్భిణులు, పిల్లలు, వివిధ రోగాలతో బాధ పడే వారికి వైద్యులు ఎంతో ఓపికతో సేవలు అందిస్తారని కొనియాడారు. వైద్యులు తాము ఎంచుకున్న విభాగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో భాగంగా వైద్యులు కొందరికైనా ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు. దీంతో ఆత్మ సంతృప్తి ఉంటుందని తెలిపారు. వైద్యం, సేవల్లో మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. వైద్యులు తమ ఆరోగ్యం, ఆహా రం శ్రద్ధ పెట్టాలని సూచించారు. సిరిసిల్ల వైద్య కళాశాల, బాలికల, బాలుర హాస్టల్ నిర్మాణ పనులను తాను పలుమార్లు సంద ర్శించానని గుర్తు చేశారు. ప్రస్తుతం బాలికల హాస్టల్ వినియోగంలోకి వచ్చిందని తెలిపారు. మెడికల్ కాలేజీ, బాలుర హాస్టల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి.. త్వరలోనే వినియోగం లోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ నిర్విష, తహసీల్దార్ మహేష్ కుమార్ పాల్గొన్నారు.



# సమాజ సేవలో ఆటో డ్రైవర్లు

## దండేపల్లిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**వాస్తవం : ఎల్కతుర్తి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన 'స్వశక్తి ఆటో యూనియన్' డ్రైవర్లు సమాజంపై తమకున్న బాధ్యతను చాటుకుంటూ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మాచర్ల శంకర్ మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణాల వల్ల ప్రస్తుతం ఆటోలు సరిగ్గా నడవక, తమ జీవన విధానం అస్తవ్యస్తంగా మారినప్పటికీ, సమాజంపై ఉన్న గౌరవంతో ఆటో డ్రైవర్లందరూ ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి తమ యూనియన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రక్తదానం చేసిన ఆటో డ్రైవర్లకు ఎల్కతుర్తి సీఐ కొండ్రు శీను, ఎస్సై ఇ. నరసింహారావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కష్టాల్లో ఉండి కూడా సమాజ హితం కోసం రక్తదానం చేసిన ఆటో డ్రైవర్ల ఉదారత్వాన్ని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ, ఎస్సైలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మాచర్ల శంకర్, ఉపాధ్యక్షులు కొంగ ప్రవీణ్, కార్యదర్శి అల్గోజు శివతో పాటు డ్రైవర్లు మాచర్ల శ్రీనివాస్, రౌతు సంపత్, కటుకూరి సురేష్, మాటూరి రవీంద్ర చారి, గడ్డం నాగేష్, కామెరా సుమన్, ఎండి జావిద్, అల్గోజు బాలకృష్ణ, గడ్డం రేవంత్, ఎండి ఖదీర్ తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

# బెల్ట్ షాపులు నిషేధం

**నిర్వహిస్తే చర్యలు తప్పదు**



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను గ్రామపంచాయతీ పాలక వర్గం నిషేధించింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దూది మనీషా– శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో నిర్వహించే బెల్ట్ షాపులు నవంబర్ ఒకటి నుండి నిషేధించినట్లు, దొంగ చాటుగా బెల్ట్ షాపు నిర్వహిస్తే రూ. 10 వేలు జరిమానా విధించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ పాలన వర్గం తీర్మానానికి వ్యతిరేకంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఎక్సైజ్, పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఏ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుల నియామకం

**వాస్తవం : బెజ్జంకి:** మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి బెజ్జంకి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని నియమించారు. ఉపాధ్యక్షులుగా గుర్రం రాజిరెడ్డి, ఏల విజయ, పంజా అజయ్, బుర్ర అంజయ్యలను నియమించారు. అధికార ప్రతినిధిగా జెల్ల ప్రభాకర్. ప్రధాన కార్యదర్శులుగా పురుమ నారాయణరెడ్డి, బొల్లి సంతోష్, పైడిపల్లి శంకర్‌లు నియామకయమయ్యారు. కార్యదర్శులుగా కొమ్మెర భూమిరెడ్డి, ఇంగాల సంజీవరావు, బోనాల ఐలయ్య, నీలం మధుకర్ రెడ్డి, రాజమహేందర్, పెండెల సంపత్ లు నియామకమయ్యారు. ఈసీ మెంబర్లుగా ఎర్రవెల్లి కోటి, పంతం పాపయ్య, కోడి ముంజ బాబు, కనగండ్ల చంద్రయ్య, గుండ అమరేందర్ రెడ్డి, కర్రావుల తిరుపతి, కుంట శ్రీనివాసులు నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ సూచించారు.




# భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి

**యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వాస్తవం : కోనరావుపేట**

భూముల రీసర్వే కు రైతులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు.కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో భూముల రీ సర్వే కొనసాగుతుండగా, శనివారం క్షేత్రస్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ..., భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఏ ఏ సర్వే నంబర్ భూముల రీ సర్వే చేయనున్నారో సమాచారం చేరవేయాలని ఆదేశించారు. రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని, సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా.. వ్యవసాయ, ఉద్యానవన



శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలు సాగు చేయాలని సూచించారు. యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని పేర్కొన్నారు. ఆయిల్ పామ్, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి శ్రీనివాస్, తహసీల్దార్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ నినో ప్రభావంతో సకాల వర్షాలు లేవు

**ఆరుతడి పంటలే శరణ్యం**

**సుబ్బంపేట రైతు సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పా శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు**

**వాస్తవం : చర్ల**

చర్ల మండలం సుబ్బంపేటలో శనివారం జరిగిన రైతు సదస్సులో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు మాట్లాడుతూ, ఎల్ నినో రావడం ఈసారి కొత్తేమీ కాదని, కాకపోతే ఈ సంవత్సరం సూపర్ ఎల్ నినో జూన్ మొదటి వారంలో ఈశాన్య రుతుపవనాలను దెబ్బ కొట్టే విధంగా వచ్చిందన్నారు. సరైన సమయంలో వర్షాలు కురవకపోవడం, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండకపోవడానికి పూర్తిగా ఎల్ నినో ప్రభావమే కారణమన్నారు.దీనికి ప్రధాన కారణం పసిఫిక్ మహాసముద్రంలో నీటి ఉపరితలంపై విపరీతమైన వేడి గాలులు వీచి కలుషిత వాతావరణాన్ని సృష్టించి, అన్ని రకాల వ్యవసాయ ఆటంకాలకు, నీటి సమతుల్యత దెబ్బతినడానికి కారణమైన సకాల వర్షాలను అతలాకుతలం చేసి పంటలకు అనువైన కాలాన్ని పాడు చేసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని, ఇటువంటి సమయంలో కరోనానే ఎదుర్కొన్న మనం ధైర్యంగా ఉండాలన్నారు.ఎండాకాలంలో వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని సీఎం చేసిన సూచనను ఆయన వివరించారు. వచ్చే వారంలో వ్యవసా యదారులకు ఆరుతడి పంటలకు అనుకూలంగా మినుములు, పెసలు సరైన సమయంలో అందిస్తామని తెలిపారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం రైతుకు అనుకూలమైన సంవత్సరం కాదని, దేవుని దయవల్ల ఇప్పటివరకు రైతులు వ్యవసాయాన్ని లాక్కొచ్చారని అన్నారు. రైతులు తమ వడ్లు, మిరపకాయలను ప్రభుత్వం ప్రకటించిన సంస్థల వద్దనే అమ్ముకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో రవితేజ రెడ్డి, ఏఈవో అఫ్రిద్ , గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

# తురుక కాశల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఏటా100 కోట్లు కేటాయించాలి**

**రాష్ట్రవ్యాప్త తురుక కాశ యువకులను ఏకం చేసేందుకే క్రీడల పోటీలు : రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్**

**వాస్తవం : కోనరావుపేట**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యల్ప సంఖ్యలో ఉన్న తురక కాశలను ప్రభుత్వం గుర్తించి వారి సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని తురక కాశ యువకులను ఏకం చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ చాంధ్ నగర్ లో శనివారం రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా బడే సాహెబ్ మాట్లాడుతూ... తురక కాశల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ఏటా 100 కోట్ల నిధులను కేటాయించాలని అన్నారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను వారం రోజుల పాటు నిర్వహించగా 23 జిల్లాల నుండి క్రీడాకారులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఇట్టి ఆటలో నల్గొండ జిల్లా ప్రథమ బహుమతి యాబై వేలు పొందగా ద్వితీయ బహుమతి ఇరువై అయిదు వేలను హను మకొండ జిల్లా క్రీడాకారులు గెలుచుకున్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, రాష్ట్ర లీగల్ సెల్ ఇంచార్జి యామిన్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం షాదుల్లా,



సహాయ కార్యదర్శి సయ్యద్ హలీం, ప్రచార కార్యదర్శి సయ్యద్ ముఖిమ్, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, అడ్వకేట్ మహమ్మద్, వార్డు సభ్యుడు మస్తాన్, తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో తారు రోడ్డు

**80 పీట్ల రోడ్డుకు విద్యుత్ స్తంభాలు తొలగింపు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అభివృద్ధితోపాటు రోడ్డు విస్తారణ కార్యక్రమాల్లో భాగంగా 80 పీట్ల తారు రోడ్డు నిర్మాణానికి విద్యుత్ స్తంభాలను తొలగించారు.వేములవాడ మూల వాగు బ్రిడ్జి నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రకారం వరకు తారు రోడ్డు నిర్మించే పనులను శనివారం ప్రారంభించారు.రోడ్డు పనులను ఆర్ అండ్ బి ఈఈ సంపత్ కుమార్, అధికారులుతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ,వైస్ చైర్మన్ నరాల శేఖర్ పరిశీలించి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఇ వాణి, మున్సిపల్ కమిషనర్ జి అన్వేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలకు పరిష్కారం



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం, పల్లిమక్త గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల సమస్యను సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్ సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ జిన్న అనూషా–అనిల్ మాట్లాడుతూ.... గ్రామ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రమాదాల నివారణకు కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదు పాయాలు కల్పించడమే మా లక్ష్యం అని తెలిపారు.సమస్య పరిష్కారానికి కృషి చేసిన విద్యుత్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఛిద్రవేణి నరేష్, జిన్న సమత– అర్జున్, విద్యుత్ లైన్ మెన్ శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాలయం, అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం



**వాస్తవం : శేర్లింగంపల్లి**

మియాపూర్ న్యూ కాలనీ శివాలయం,అభయాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభిషేకంలు, గణపతి హోమం, చండీ హోమము ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు నిర్వహించినారు. తదనంతరం శివ పార్వతుల కళ్యాణము, సీతారాముల కళ్యాణం, నిర్వహించి తదనంతరం చిన్న గౌడ్ వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసాదం వచ్చిన భక్తులకి అందించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకి హోమంలో కూర్చున్న భక్తులకి కమిటీ సభ్యులకి శ్రీ విజయ వినాయక యూత్ సభ్యులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓసి 1 పూర్తిస్థాయి ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదు

**కంపెనీ ఉద్యోగులకు,స్థానికులకు పెద్దపీట వేయాలి**
**టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి**



**వాస్తవం : రామగిరి :**

ఓపెన్ కాస్ట్ వన్ లో 60% పనులను సింగరేణి ఉద్యోగుల చేత ఓవర్ బర్డెన్ వెలికితీత పనులు చేపించాలి,ఓ సి పి వన్ ఓవర్ బర్డెన్ వెలికితీతలో స్థానిక యువకులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని కాంట్రాక్టు దక్కించు కున్న శుషి కంపెనీకి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్1కు చాలా సుదీర్ఘమైన చరిత్ర ఉన్నది. 1975లో మొదటి ఓపెన్ కాస్టుగా భూమి పూజ గావించి 80వ దశకంలో బొగ్గును వెలికితీయడం ప్రారంభించింది. నాటి నుండి నేటి వరకు ఉత్పత్తిలో సింగరేణిలో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తూ కంపెనీకి అనేక లాభాలు గడిస్తూ అక్షయపాత్రగా ఉన్న ఓపెన్ కాస్ట్ నేడు అరకొర కార్మికులతో సతమతమవుతున్నది. సుమారు 50 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా బొగ్గును కార్మికులే ఉత్పత్తి చేస్తూ రాష్ట్రానికి కరెంటు ఉత్పత్తికి బొగ్గును అందించి పరోక్షంగా కరెంటు ఉత్పత్తికి తన వంతు కృషిని అందించింది. డ్రాగ్ లైన్ లాంటి పెద్ద యంత్రాలను ప్రథమంగా ఓ సి వన్ లోనే ప్రవేశపెట్టి ఉత్పత్తిని ఎన్నో రెట్లు వేగవంతం చేసి కంపెనీకి అనేక కోట్ల లాభాలు ఆర్జించి పెట్టిన ఓసిపి వన్ నేడు ప్రైవేటు కాంట్రాక్టర్ల చేతిలో బందీ అయిపోయింది. ఇంత మంచి రికార్డు ఉన్న ఈ గనిని అధికారుల సరైన ప్లానింగ్ లేకుండా,పర్యావరణ సరైన సమయంలో అనుమతులు తీసుకురావడంలో విఫలం చెంది నేటి పరిస్థితికి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది అని ఆయన అన్నారు. ఓబి కాంట్రాక్టు దక్కించుకున్న సుశి ఇన్ఫ్రా కంపెనీ భూనిర్వాసిత మరియు స్థానికులకే 80% ఉద్యోగావకాశాలు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో ఓబీ పనులను జరగనివ్వబోమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం చేస్తున్న ప్రైవేటీకరణకు జాతీయ సంఘాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది ఇంత ప్రైవేటీకరణ జరుగుతున్నప్పటికీ జాతీయ సంఘాల స్పందన లేకపోవడం హాస్యాస్పదం, ఈ సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా ఉన్నాయని కార్మికులు భావిస్తున్నారు. ఈ సమావేశంలో కేంద్ర సంయుక్త కార్యదర్శి దేవ శ్రీనివాస్,ఒసిపి1 పిట్ సెక్రటరీ గిటుకు శ్రీని వాస్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సైండ్ల సత్యనారాయణ,సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీ కాంతరావు బ్రాంచ్ సెక్రటరీలు అల్లం తిరుపతి,గండి శ్రీని వాస్,ఒసిపి2 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులతో ఓపెన్ హౌస్



**వాస్తవం : చందుర్తి**

పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్లో శనివారం విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తు పోలీసు పని తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్, పోలీస్ సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారిపై ఘోరం
# వాకర్‌ను ఢీ కొట్టి
# పరారైన గుర్తు తెలియని వాహనం



**వాస్తవం : హుస్నాబాద్ :**

నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి పరారైన ఘటన హుస్నాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామ వాస్తవ్యుడు, హుస్నాబాద్ పట్టణంలోని నాలుగు గిరకల బావి సమీపంలో నివాసం ఉంటున్న గాజుల దేవేందర్ (55) ప్రతిరోజు మాదిరిగానే శనివారం తెల్లవారు జామున స్నేహితుడితో కలిసి మార్నింగ్ వాక్ కు బయలుదేరాడు. గాంధీ చౌరస్తా, బస్ డిపో రోడ్డు నుండి హుస్నాబాద్ – సిద్దిపేట ప్రధాన రహదారిపై వాకింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో హెచ్ పి పెట్రోల్ బంక్ వద్దకు చేరుకోగానే వెనక నుండి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవేందర్ తలకు తీవ్రమైన గాయాలై రక్తస్రావం జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది రాజు ఆ ప్రదేశానికి చేరుకొని, దేవేందర్ ను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రక్తస్రావం ఎక్కువ కావడం, తీవ్రత ఎక్కువగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని అపెక్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే తలలో రక్తం గడ్డ కట్టడం, ప్రక్కటెముకలు విరిగిపోవడం, వెన్నెముకకు బలమైన గాయాలు అవడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. కాగా గాజుల దేవేందర్ పట్టణంలోని ఓ ఆయిల్ షాపులో గుమస్తాగా పని చేస్తున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దేవేందర్‌ను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం కోసం సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు.

## 3.22 కోట్ల వ్యయంతో ఉప్పల్ బస్ టెర్మినల్‌కు
# మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన

**వంద రోజుల్లో పూర్తి చేస్తాం**
**పాల్గొన్న మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి,**
**కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**వాస్తవం : మేడిపల్లి :**







మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 10 ఉప్పల్ జోనల్ వర్క్ షాప్ వద్ద పాత ఉప్పల్ బస్ డిపో స్థలంలో మూడు కోట్ల 22 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆధునిక సిటీ బస్ టెర్మినల్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో నిర్మించిన టెర్మినల్ కు ప్రయాణికులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వంద రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆర్టీసీ ఎం డి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి,తోటకూర వజ్రేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాములు, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, బొమ్మకు కళ్యాణ్ కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి గ్రీన్ మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులో ప్రయాణించారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు అధునాతన సౌకర్యాలతో బస్ టెర్మినల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నుంచి రోజుకు ఒక వెయ్యి 53 బస్సులు చెప్పులు నడుస్తున్నాయని కొత్త నిర్మల అందుబాటులోకి వస్తే రోజుకు లక్ష మంది ప్రయాణికులకు పెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చని పేర్కొన్నారు. భువనగిరి, యాదగిరిగుట్ట హనుమకొండ, వరంగల్, సూర్యాపేట,తొర్రూర్ తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచి బస్సులు నడుస్తాయని వివరించారు కొత్త బస్సు స్టేషన్ ప్రాంతాల పేరుతో నామకరణం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దర్గ దయాకర్ రెడ్డి, కొత్త సుశాంత్ గౌడ్, కొత్త రవి గౌడ్, కావిడే పోచయ్య వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం



# వరంగల్ కింగ్స్ దెబ్బకు లిరాన్ లియోస్ చిత్తు

**- 94 పరుగుల తేడాతో ఘన విజయం**
**36 బంతుల్లోనే చెలరేగిన అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి జట్టు**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి**

సీ.ఆర్.వై.ఏ 2026 క్రికెట్ పోటీల్లో అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డికి చెందిన వరంగల్ కింగ్స్ జట్టు మరోసారి సత్తా చాటింది. శనివారం లిరాన్ లియోస్ జట్టుతో జరిగిన పోరులో బ్యాటుతో, బంతితో అదరగొట్టి 94 పరుగుల భారీ తేడాతో జయకేతనం ఎగరవేసింది.తొలుత బ్యాటింగ్ చేసిన వరంగల్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 257 పరుగులను, అధిరోహించింది.

**యెరువ మహేష్ రెడ్డి విధ్వంసకర శతకం**

ఈ భారీ పరుగులకు ప్రధాన కారణం యెరువ మహేష్ రెడ్డి మెరుపు శతకం కేవలం 36 బంతుల్లోనే, 6 ఫోర్లు 10 సిక్సర్లతో 105 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తించాడు. అతనికి తోడుగా నిఖిల్ రెడ్డి 37 బంతుల్లో 57 పరుగులు, అంబటి లౌర్డు రెడ్డి 28 బంతుల్లో 39 పరుగులతో రాణించారు.

**బౌలింగ్‌లో కీర్తి కుమార్ రెడ్డి విజృంభణ**

257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లిరాన్ లియోస్ జట్టు, వరంగల్ కింగ్స్ బౌలర్ల ధాటికి 163 పరుగులకే కుప్పకూలింది. లిరాన్ లియోస్‌లో వివేక్ రెడ్డి 71 పరుగులతో పోరాడినా ఫలితం లేకపోయింది.వరంగల్ కింగ్స్ తరపున కీర్తి




కుమార్ రెడ్డి 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు.

**జట్టు సమిష్టి కృషితో విజయం**

బ్యాటింగ్ లో భారీ పరుగులు బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శనతో వరంగల్ కింగ్స్ తన సమగ్ర సామర్థ్యాన్ని చాటుకుంది. ఈ విజయం ఆటగాళ్ల పట్టుదలకు జట్టు సమన్వయానికి నిదర్శనమని, రాబోయే పోటీల్లోనూ ఇదే జోరు కొనసాగించాలని టీం ఏ.బీ.ఆర్ తరపున అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డికి, వరంగల్ కింగ్స్ జట్టుకు అభినందనలు తెలియ జేస్తున్నామని సి వై ఆర్ జట్టు తెలిపారు.

# కారు దొంగిలించిన నిందితుడికి జైలు

**100 రూపాయలు జరిమానా,**
**ఏడాది కఠిన కారాగార శిక్ష విధించిన న్యాయస్థానం : సీఐ ప్రభాకర్**

**వాస్తవం : జూబ్లీహిల్స్**

వంద రూపాయల జరిమానాతో పాటు ఏడాది కఠిన కారాగార శిక్ష ను 14వ ఏసీ జేఎం కోర్టు నిందితుడికి విధించిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రభాకర్ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వెంగళరావునగర్ ప్రాంతానికి చెందిన వై. రాంబాబుకు ప్రముఖ స్టూడియో అయిన సారథి స్టూడియో ముందు ఒక కార్యాలయం ఉంది. కార్యాలయ ప్రాంగణం ముందు తన కారును పార్కు చేశాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూసేసరికే కారు మాయమైంది. సమీప పోలీస్ స్టేషన్ మధురానగర్‌కి చేరుకొని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న మధురానగర్ డిఐ శ్రీనివాస్ దర్యాప్తు ప్రారంభించారు. సమీప ప్రాంతంలో జరిగిన దర్యాప్తు ఆధారంగా సేకరించిన వేలిముద్రల ఆధారంతో నాగర్ కర్నూ లు జిల్లా తెలకపల్లి మండలం గట్టునెల్లి కుదురు గ్రామానికి చెందిన




పులిజాల చిన్న ఎల్లయ్యను నిందితుడిగా గుర్తించారు. ఫిబ్రవరి 10న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు అతని నుంచి కారుని స్వాధీనం చేసుకున్నారు. నేరం రుజువు కావ డంతో నాంపల్లిలోని 14వ ఏసీ జేఎం కోర్ట్ న్యాయమూర్తి సౌమ్య నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు 100 జరి మానా విధించారని మధురానగర్ సిఐ ప్రభాకర్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**బీజేపీ మండల అధ్యక్షులు**
**ననుబోతు సైదులు యాదవ్**

**వాస్తవం : అడ్డగూడూరు :**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ అన్నారు. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.2023 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలను సమర్పించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి, వారి హక్కుల కోసం పోరాడే ప్రతినిధిని ఎన్నుకోవాలని, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య హక్కు అని, ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో నమోదు ప్రక్రియలో పాల్గొని ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన కోరారు.



## పట్టభద్రుల ఓటరు నమోదు

# వేగవంతం చేయాలి

**కొలన్ సుభాష్ రెడ్డి**



**వాస్తవం : రాజేంద్రనగర్**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సూచన మేరకు ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసే కునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాజేంద్ర నగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదర్గూడా క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ, అర్హులైన ఓటర్ల గుర్తింపు, అవసరమైన పత్రాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గడువులోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాలిగం చిత్తారి, పోయిల జీవన్దాస్, అత్తాపూర్, హైదర్గూడా డివిజన్ అధ్యక్షులు వనం శ్రీరామ్ రెడ్డి, చెట్టి గారి నరేందర్, గుమ్మడి కుమార్ ఎర్లకాడి సూర్యం, సదాల వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, రాము యాదవ్, బంగి శ్రీనివాస్, ముఖేష్, లక్ష్మణ్, రాజేష్ యాదవ్, శ్రీనివాస్, అజయ్, నారాయణస్వామి, శ్రీ వర్ధన్ రెడ్డి, కృష్ణా రావు, వాసు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**వాస్తవం : బెజ్జంకి**

బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త కుమారుడు అనారోగ్యంతో, భర్త వారం రోజుల వ్యవధిలో మృతి చెందగా శనివారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరామర్శించారు. బెజ్జంకి మండలకేంద్రానికి చెందిన తిప్పారపు సురేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, సోషల్ మీడియా ఇంచార్జీ ఎల శేఖర్ బాబు, కల్లేపల్లి సర్పంచ్ బిగుల్ల మోహన్ , తిరుపతి రెడ్డి, ఘనపురం తిరు పతి, మాశం బాబు, కనగండ్ల శంకర్, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, దేవరాజ్, రాజు, రాజయ్య, సుధగోని రాజయ్య, నలు వాల స్వామి, శివ, తిరుపతి, బుర్ర లింగయ్య, శంకర్, ఉదయ్, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం



# నేనే బ్రాండ్ అంబాసిడర్

- రక్షణ రంగానికి తెలంగాణ సురక్షితం
- మీ పెట్టుబడులు రెండింతలు చేయండి...
- పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థితి నుంచి సూపర్ పవర్‌గా ఎదగాలి..
- మీ పెట్టుబడులకు నాది పూచీ...మీకు ఏమి కావాలో చెప్పండి..చేయడానికి రెడీ
- రాష్ట్రంలో రాజకీయ పార్టీల విధానాల మధ్య విభేదాలు ఉండొచ్చు.. కానీ రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదు
- త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0 తెస్తాం
- రక్ష ఎక్స్‌పో-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి

**హైదరాబాద్:** 'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే మీకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా. మీకు ఏమి కావాలో చెప్పండి చేయడానికి రెడీ. మీ పెట్టుబడులు రెండింతలు చేయండి. దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఆయుధ రంగంలో సూపర్ పవర్‌గా ఎదగాలి. రక్షణ రంగంలో ప్రపంచస్థాయిలో అగ్రగామిగా భారత్‌ను చూడాలన్నది నా ఆకాంక్ష. యుద్ధానికి అవసరమైన సాంకేతికతను దిగుమతి చేసుకునేస్థాయి నుంచి రక్షణ సాంకేతిక ఎగుమతులు చేసే దేశంగా భారత్ ఎదగాలి. యుద్ధం కోసమే కాకుండా, శాంతిని కాపాడేందుకు కూడా ఆయుధాలు అవసరం. శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి కూడా మనకు ఒక వ్యూహాత్మక ఆధిక్యాన్ని ఇస్తుంది. దేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదగాలి. మీ పెట్టుబడులకు నాది పూచీ. మీ పెట్టుబడులకు రెట్టింపు లాభాలు పొందేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. లక్ష్యాన్ని సాధించడానికి నా నుంచి మీకు ఎలాంటి సహకారం కావాలో చెప్పండి. నేను చేస్తాను' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రక్ష ఎక్స్‌పో--2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి తాజ్ ఫలక్‌నుమాలో రక్షణ, వాయు, అంతరిక్ష పరికరాల ఉత్పత్తి సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలు, రక్షణ రంగ ప్రముఖులకు ఇచ్చిన విందు సందర్భంగా రేవంత్ మాట్లాడారు.

**నైపుణ్య యువత తెలంగాణలో ఉంది...**

'భారత్‌లో హైదరాబాద్ ఒక వ్యూహాత్మకమైన ప్రదేశంగా కీలకమైన స్థానంలో ఉంది. హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరం. అనేక ముఖ్యమైన పరిశోధనా సంస్థలకు నిలయం. భారత సైన్యం, వైమానిక దళాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన వ్యూహాత్మక కేంద్రాలు ఇక్కడున్నాయి. దక్షిణ భారతదేశంలో సముద్రతీరం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ. అయినప్పటికీ, భారత నౌకా దళానికి రాష్ట్రం కీలకమైన సేవలు అందిస్తోంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యంత తక్కువ పౌనఃపున్యాల నౌకాదళ రాడార్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రక్షణ, వాయు, అంతరిక్ష రంగాల్లోని పరిశ్రమల్లో పని చేయడానికి అత్యంత నిపుణులైన యువత అవసరం ఉందని, ఆ యువత తెలంగాణలో లభిస్తారని చెప్పారు. అందుకోసం తాము స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి.. దానిని పారిశ్రామికవేత్త చేతిలో పెట్టామన్నారు. 'రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదు. రాజకీయంగా, సైద్ధాంతికంగా భిన్నాభిప్రాయాలున్నా.. పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో మాకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. కీలక రంగాల్లో ఉన్న వారంతా పెద్ద పెద్ద లక్ష్యాల తో ఆలోచనలు చేయాలి. మన దగ్గర తెలివైన, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అవసరమైన వనరులున్నాయి. త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0ను విడుదల చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్‌ల ఎకానమీగా మార్చడానికి మీ అందరి సహకారం అవసరమన్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో మిమ్మల్ని మళ్లీ కలుస్తా అని రేవంత్ అన్నారు.

**అంతర్జాతీయ అవకాశాలు : భట్టి**

పెట్టుబడులకు భరోసా, పరిశ్రమలకు నిరంతర విద్యుత్, వేగవంతమైన అనుమతులు, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు స్థానిక సంస్థలకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో పెట్టుబడుల ఆకర్షణతోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న పరిశ్రమలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పారిశ్రామిక రంగానికి నమ్మకమైన విద్యుత్ సరఫరా, పటిష్టమైన ఆర్థిక ప్రణాళికలు, పారదర్శకమైన ప్రభుత్వ విధానాలు కీలకమని చెప్పారు.

**తెలంగాణ కీలక పాత్ర: మంత్రి ఉత్తమ్**

అంతర్జాతీయ ఏరోస్పేస్ సంస్థలు, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రత్యేక విడిభాగాల తయారీ పరిశ్రమలతో హైదరాబాద్‌లో బలమైన పారిశ్రామిక వ్యవస్థ ఏర్పడిందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. స్వదేశీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, దేశీయ తయారీని విస్తరించడం, అంతర్జాతీయంగా పోటీపడగల పారిశ్రామిక సరఫరా వ్యవస్థలను నిర్మించడం వంటి భారతదేశ లక్ష్యాల సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

**కొత్త చాప్టర్ ప్రారంభం: శ్రీధర్‌బాబు**

రాష్ట్రంలో రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లోని పరిశ్రమల కొత్త చాప్టర్ ప్రారంభంకాబోతోందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఎప్పటి నుంచో రక్షణరంగానికి చెందిన పలు పరిశ్రమలను దూరదృష్టితో మన పూర్వీకులు ప్రారంభించారని చెప్పారు. తెలంగాణలో నైపుణ్య యువతకు కొదవ లేదని, అంతర్జాతీయ సంస్థలకు సరిపడా నిపుణులను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, స్కైరూట్ సీఈవో పవన్‌కుమార్, భారత్‌ఫోర్జ్ అధిపతి బాబా కల్యాణ్, రక్షణ రంగ నిపుణులు, భారత సాయుధ దళాల అధికారులు మాట్లాడారు. రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష, అంతర్గత భద్రత రంగాలకు చెందిన 90కిపైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీల ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామీణప్రాంతాల అభివృద్ధి,
# మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

**చింతకాని మండలంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో డిప్యూటీ సీఎం భట్టి**

**వాస్తవం - ఖమ్మం ప్రతినిధి**



గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రజాప్రభుత్వ ప్రధానలక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. గ్రామాల్లో రహదారులు, విద్యుత్, తాగు నీటి సదుపాయాలు మెరుగుపరుస్తూ ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని భట్టి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో శనివారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పర్యటించారు. జిల్లా కలెక్టర్ దివాకర, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిలతో కలిసి అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. పొద్దుటూరు గ్రామంలో రూ.3.5 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణపనులు, తిమ్మినేనిపాలెం గ్రామంలో రూ.8.25 కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులు, రామకృష్ణాపురంలో ఆ గ్రామం నుంచి కొత్తగూడెం వరకు దేవరపల్లి హైవేను కలుపుతూ రూ.3 కోట్లతో చేపట్టనున్న బీటీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. రామకృష్ణాపురం గ్రామం నుంచి పెద్దగోపతి రోడ్డు వరకు రూ.50 కోట్లతో చేపట్టనున్న రహదారివిస్తరణ, అభివృద్ధి పనులకు, కొదుమూరులో వెంకటపాలెం నుంచి చింతకాని రోడ్డు వరకు రూ.60 కోట్లతో నాలుగు వరుసల రహదారిగా చేపట్టనున్న విస్తరణ, అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిమ్మినేనిపాలెం ఎస్సీకాలనీ లో రూ.62 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, గాంధీనగర్ ఎస్సీ కాలనీలో రూ.46 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణాసౌకర్యాలు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే విద్యుత్ వ్యవస్థ బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందుల్లేని ప్రజాసంక్షేమం, గ్రామీణ అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కొదుమూరు గ్రామ శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల సతీష్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ కూడా పెరిగే అవకాశం ఉందని భట్టి విక్ర మార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023లో 15,493 మెగావాట్లుగా ఉండగా, 2026 నాటికి 20,018 మెగావాట్లకు చేరిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో నిరంతరాయంగా సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లలో సుమారు 15 లక్షల పంపుసెట్లకు భూగర్భజలాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. భూగర్భజలాలు లేని ప్రాంతాల్లో మోటార్లను ఉపయోగించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వనరులను నిర్లక్ష్యంగా వినియోగిస్తే భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

# నా గెలుపుపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**రామగిరి మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు చేతి సుధాకర్**



**వాస్తవం : రామగిరి:**

శనివారం రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను రామగిరి మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ శనివారం మర్యాదపూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా ఫోరం నూతన అధ్యక్షుడు చేతి సుధాకర్,ఇతర కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చేతి సుధాకర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల ఆదేశాల మేరకు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ పూర్తి సహకారంతోనే తాను విజయం సాధించానని స్పష్టం చేశారు.అయితే తన గెలుపుపై కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,ఆ ఆరోపణలు పూర్తిగా అబద్ధమని ఆయన ఖండించారు. ఎన్నికల్లో తాము నిజాయితీగా పోటీ చేసి గెలిచామని స్పష్టం చేశారు.తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎల్లే రామ్మూర్తి,మాజీ ఎంపీపీ అరెల్లి దేవిక కొమురయ్య గౌడ్,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,ఎరుకల బాపూరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒర్రె సదయ్య, మాదాసి శ్రీనివాస్,బండ సంపత్,ఆరెల్లి విజయ,రాము యాదవ్ మిగతా వాటితో సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల పంట రుణాలు..
# అప్పులు మాఫీ చేయాలి

**బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ నియోజకవర్గ బిఎస్పీ పార్టీ ఇన్చార్జ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్.రైతుల పంట రుణాలు వివిధ అప్పులు మాఫీ చేయాలని శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొంటాయని కరెంటు,నీరు పొదుపుగా వాడాలని అధికారంలో ఉన్న సీ.ఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పడం జరిగిందని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలంటే కోతుల వల్ల తీవ్ర నష్టం జరిగే పరిస్థితులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వానికి కోతుల పట్ల సమగ్ర ప్రణాళిక లేక రైతులు వరి పంట తప్ప వేరే పంటల వైపు మొగ్గు చూపలేకపోతున్నారని అన్నారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని హుస్నాబాద్ నియోజకవర్గంలో కోతులు పట్టడానికి చర్య తీసుకోవాలని గతంలో బీ.ఎస్పీ. పార్టీ పక్షాన వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు.కానీ మూడు సంవత్సరాలైనా మూడు కోతులు పట్టిన పరిస్థితి కనబడటలేదని ఎల్ నినో ప్రభావం రైతుల మీద ఉంటుంది కాబట్టి రైతులకు సంబంధించి పంట రుణాలు,గృహా రుణాలు,వారి పిల్లల విద్య రుణాలు, ఇంకా ఏమైనా రుణాలు ఉంటే ప్రభుత్వం మాఫీ చేయాలని బి.ఎస్.పి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.క్రాప్ హాలిడే చేయాలంటున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ప్రతి కుటుంబంకు 25 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు గంగుల రాజయ్య, కాశ వేణిఓదయ్య, దొంతరమైన ఎల్లయ్య తదితరులు ఉన్నారు.




# ఎవరు జర్నలిస్టులు? ఎవరికి ఇళ్ల స్థలాలు?




**ప్రభుత్వం వద్ద ప్రామాణికం ఉందా?**

**అసలు రాష్ట్రంలో ఎంత మంది పాత్రికేయులు ఉన్నారు?**

**అక్రిడేషన్ ఉన్నవారు ఎంతమంది?**

**ఇళ్ల స్థలాలు రాష్ట్రంలో ఉన్న మొత్తం జర్నలిస్టులకు ఇస్తారా?హైదరాబాద్‌కే పరిమితం చేస్తారా?**

**అక్రిడేషన్ ఉన్నవారే అర్హులా?..నిజమైన సీనియర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తారా?**

**అక్రిడేషనే ప్రామాణికం అయితే సగం అక్రిడేషన్లు నాన్ జర్నలిస్టుల చేతిలోనే**

**జర్నలిస్టులంటే కార్పోరేట్ మీడియాల్లో పనిచేసేవారేనా?**

**చిన్న పత్రికలు లెక్కలో ఉంటాయా?**

**రెండు మూడుసార్లు ఇళ్ల జాగలు తీసుకున్నవారి సంగతి ఏంది?**

**పూర్తి విచారణకు నిష్పక్షపాత కమిటీ వేస్తారా?**

**తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులకు కూడా ఇక్కడ ఇండ్ల జాగలు ఇస్తారా?**

**జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల జాగలంటూ మంత్రి పొంగులేటి ప్రకటన ఉత్తుత్తిదేనా?**

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మంత్రి పొంగులేటి చేసిన ప్రకటన ఆహ్వానించగదగింది.అయితే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రకటన ఇంత అకస్మాత్తుగా చేయడం వెనక ఉన్న కారణాలేంటి? ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యతిరేక ప్రచారం చేయకుండా కట్టడి చేయడానికే మంత్రి నోటి వెంట ఈ ప్రకటన వచ్చిందనే అనుమానాలు కొందరు జర్నలిస్టుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఏది ఏమైనప్పటికీ జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇస్తామంటే సంతోషించాల్సిందే.అయితే జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి పొంగులేటి ప్రకటించడం బాగానే ఉంది.. కానీ ప్రభుత్వం వద్ద పాత్రికేయులకు ఇండ్ల జాగలు ఇవ్వడానికి ప్రామాణికం ఏదైనా ఉందా? ఉంటే అది అందరికీ ఆమోదయోగ్యమైనదేనా అన్న ప్రశ్న ఉంది. అసలు జర్నలిస్టులు అంటే ఎవరు? ఎవరికి ఇండ్ల జాగలు ఇవ్వాలి? అన్న సందేహం ఎప్పటి నుంచో ఉంది.వాస్తవానికి ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండేవారే పాత్రికేయులు.ఇలాంటి పాత్రికేయులు ఇప్పుడు రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారు? అందులో ఇండ్ల జాగలు ఇంతవరకు రాని వారు ఎంత మంది ? వీరిని గుర్తించేది ఎలా? జర్నలిస్టు కార్డు ఉంటే ఎవరికైనా ఇండ్ల జాగలు ఇస్తారా? లేక అక్రిడేషన్ ఉంటేనే ఇండ్ల జాగలు ఇస్తారా? హైదరాబాద్‌లో మాత్రమే ఇండ్ల జాగలు ఇస్తారా? లేక రాష్ట్రం మొత్తం ఇస్తారా? ఇలా అనేక ప్రశ్నలు ఉన్నాయి.వాస్తవానికి గడిచిన ఐదేండ్లలో మీడియా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.డిజిటల్ మీడియా ప్రాధాన్యం పెరగడంతో వేలాది మంది జర్నలిస్టులంటూ పుట్టుకొచ్చారు.ఇందులో వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న యూట్యూబ్ ఛానెళ్లు,డిజిటల్ మీడియా ప్రతినిధులు,సోషల్ మీడియా ప్రతినిధులు జర్నలిస్టులుగా చెలామణిలోకి వచ్చారు. పీడీఎఫ్ పత్రికలు,ఆన్‌లైన్ పత్రికలతోపాటు ఇప్పుడు ఏఐ పత్రికలు భారీగానే ఉన్నాయి.ఇలాంటి మీడియాల్లో పనిచేసేవారంతా జర్నలిస్టులేనని కొంతమంది అంటుండగా లేదు..వారు జర్నలిస్టులు కానేకాదు అని మరికొంతమంది అంటున్నారు.ఈ చిక్కుముడి వీడటానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ఫార్ములా ఉందా?.ఒకవేళ వీరందరిని జర్నలిస్టులుగా గుర్తించి ఇండ్ల జాగలు ఇస్తామంటే వీరి సంఖ్య వేలల్లోనే ఉంది. ఇక అక్రిడేషన్ ప్రాతిపదికనే జర్నలిస్టులను గుర్తిస్తామంటే ఇప్పుడు అక్రిడేషన్లు సగం సంఖ్య నాన్ జర్నలిస్టుల చేతిలో ఉన్నాయి. రూ.30 వేల నుంచి 50 వేలకు అంగట్లో అక్రిడేషన్లు కొనుగోలు చేసి జేబుల్లో ఉంచుకున్నవారందరినీ పాత్రికేయులుగా గుర్తిస్తామంటే నిజమైన జర్నలిస్టులకు అన్యాయం చేసినట్లే. ఒక్కసారి ప్రభుత్వం ఇప్పుడు జారీ చేసిన ప్రతీ అక్రిడేషన్ కార్డు మీద నిష్పక్షపాత విచారణ చేస్తే అనేక దారుణమైన నిజాలు బయటపడతాయి. ఇనుము స్క్రాప్ దొంగల నుంచి రాజకీయ పార్టీల కండువాలు వేసుకునే వారితోపాటు ప్రభుత్వ ఉద్యోగులు,రేషన్ డీలర్లదాక చాలామంది నాన్ వర్కింగ్ జర్నలిస్టుల జేబుల్లోకి అక్రిడేషన్లు చేరిపోయాయి.ఇప్పుడు ఇలాంటివారందరికీ ఇండ్ల జాగలు ఇస్తారా? అన్నది అసలు సమస్య.ఇక జర్నలిస్టులంటే కేవలం కార్పోరేట్ పత్రికలైన ఈనాడు,సాక్షి,ఆంధ్రజ్యోతి,నమస్తే తెలంగాణ, వెలుగు..ఇలాంటి పత్రికల్లో పనిచేసేవారే జర్నలిస్టులా..?వారికే ఇళ్ల జాగలు ఇస్తారా? అన్నది మరో ప్రశ్న.ఒకవేళ ఇలాంటి కార్పొరేట్ మీడియాల్లో పనిచేసేవారికే ఇండ్ల జాగలు అంటే ఈ పత్రికలు ప్రజలకోసం పనిచేయడం ఎప్పుడో మర్చిపోయాయనే విమర్శలున్నాయి.రాజకీయ పార్టీలకు కొమ్ముకాస్తూ వాటి ప్రయోజనం కోసమే పనిచేసే పార్టీల మీడియాల్లో పనిచేసేవారు జర్నలిస్టులే అయినప్పుడు చిన్న మీడియాలు, యూట్యూబ్‌ల వేదిక ద్వారా ప్రజల కోసం పనిచేసే వారు పాత్రికేయులు కాకుండా పోరు కదా? మరి ఈ విషయంలో కూడా ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రాతిపదిక ఉన్నదా? అన్నది తేలాల్సి ఉంది.ఇక ఇప్పటికే చాలామంది సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ల నేతలు రెండు మూడు ప్రాంతాల్లో ఇండ్ల జాగలు దక్కించుకున్నారు.ఇలాంటి వారికి మళ్లీ ఇప్పుడు కూడా ఇండ్ల జాగలు ఇస్తారా? అన్నది అసలు ప్రశ్న. ఇప్పుడు జర్నలిస్టు సంఘాల్లో ఉన్న ప్రముఖ కార్పోరేట్ మీడియా ప్రతినిధులు ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు దక్కించుకున్నారు.ఇప్పుడు మళ్లీ హైదరాబాద్‌లో ఇండ్ల స్థలాలు చేజిక్కించుకోవడానికి ప్రభుత్వం పెద్దల వద్ద లాబీయింగ్‌లు చేస్తున్నారు.ఇలాంటి వారందరి విషయంలో ప్రభుత్వ కఠిన వైఖరి అవలంభించి ఇప్పటికీ ఇండ్ల జాగలు రాని అసలు పాత్రికేయులకు న్యాయం చేస్తుందా లేదా అన్నది అనుమానమే.ఇక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు జర్నలిస్టులు హైదరాబాద్‌లో ఉన్నారు.ఇప్పుడు వారికి తెలంగాణలో కూడా ఇండ్ల జాగలు ఇస్తారా? ఒకవేళ తెలంగాణ జర్నలిస్టులు ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే అక్కడ తెలంగాణ వారికి ఇండ్ల స్థలాలు ఇస్తారా? అన్న ప్రశ్న కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ ముందుగా ప్రభుత్వానికి జర్నలిస్టులు అంటే ఎవరు? ఎవరికి ఇండ్ల జాగలు ఇవ్వాలి? పేద జర్నలిస్టులను ప్రాధాన్యత క్రమంలో గుర్తింపు ఇవ్వాలా? లేక కేవలం కొన్ని అగ్రశ్రేణి మీడియా ప్రతినిధులు,ఒక జర్నలిస్టు సంఘం లాబీయిస్టులు చెప్పినట్లు గుర్తించాలా? లేక అసలైన జర్నలిస్టులను గుర్తించడానికి నిష్పక్షపాత రాజ్యాంగ బద్ధ హోదాతో కమిటీని వేసి అసలైన జర్నలిస్టులను గుర్తిస్తారా? అన్నది ప్రభుత్వం స్పష్టం చేయాలి. ముందుగా ఇప్పుడు జారీ చేసిన ప్రతీ అక్రిడేషన్ కార్డు మీద విచారణ చేపట్టాలి.ఇప్పటికే ఇండ్ల జాగలు తీసుకున్నవారి వివరాలను సేకరించాలి.నాన్ జర్నలిస్టులు,రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న యూట్యూబ్ చానెళ్లు,సామాజిక మాధ్యమాల్లో పనిచేసే వారు ఎవరు? విద్యార్హతలు ఏంటి? క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎవరు? ఇలా అనేక అంశాల మీద లోతైన అధ్యయనం చేయాలి? జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇస్తామంటే అది రాష్ట్రం మొత్తమా? లేక కేవలం హైదరాబాద్‌లో కొందరు కార్పొరేట్ మీడియాల ప్రతినిధులను మెప్పించడానికి చేస్తున్న ప్రయత్నమా?అన్నది ఇప్పుడు అనుమానంగా ఉంది.ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో మీడియాలంటే కేవలం కార్పోరేట్ మీడియాలు.. జర్నలిస్టులంటే ఆ ప్రభుత్వానికి తొత్తుగా ఉన్న జర్నలిస్టు సంఘం ఇచ్చిన లిస్టు మాత్రమేనంటూ నాడు పాత్రికేయులకు మొండిచేయి చూపించిన చరిత్ర చూశాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా ఇన్నాళ్లూ ఇదే పోకడలో ఉంది.ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లు అయినా ఇప్పటివరకూ పాత్రికేయులకు చేసిన మేలు ఒక్కటీ లేదు.గతంలో ఆ ప్రభుత్వ తొత్తుగా ఉన్న సంఘం మాట నాటి పాలకులు వింటే ఇప్పుడు ఈ ప్రభుత్వానికి తొత్తుగా ఉన్న జర్నలిస్టు సంఘం మాటలే వింటూ అసలైన జర్నలిస్టుల నోట్లో మట్టికొడుతున్నారు.అసలు జర్నలిస్టులంటే ఎవరు? ఎవరికి ఇండ్ల జాగలు ఇవ్వాలి? ఎవరు అర్హులు అనే విషయం తెలుసుకోవడానికి ప్రభుత్వం స్వంతంగా ఓ యంత్రాంగం ఏర్పాటు చేసుకోలేదా? నిజాయితీగా, అంత సామర్థ్యం సర్కార్‌కు లేదా? నిష్పక్షపాతంగా జర్నలిస్టులను గుర్తించలేదా? మధ్యలో ఆ తొత్తు సంఘాలు..ఈ దళారీల మాటలు వినడం ఎందుకు? ముందుగా సంబంధిత మంత్రి ఈ విషయం మీద పూర్తి అవగాహన పెంచుకోవాలి.ఎవరు జర్నలిస్టులనేది ప్రతీ మండలంవారీగా జాబితా తయారు చేయించాలి.నిజాయితీగా క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులను గుర్తించాలి. ఇందుకోసం అక్రిడేషన్ల ప్రామాణిక,ఇంకెవరో సిఫారసు లేఖలు,ప్రలోభాలు,పైరవీలకు తావు లేకుండా ముందుగా ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టుల జాబితా సిద్ధం చేయాలి.ఆ జాబితాలో 50 వేల లేక లక్ష సంఖ్య ఉందా? అనేది తేలాలి.జర్నలిస్టులంటే కేవలం అక్రిడేషన్లు ఉన్నవారు కాదని, అక్షరం ముక్కరాని సంఘాల లాబీయిస్టులు అంతకన్నా కాదని తెలుసుకోగలగాలి.జర్నలిస్టులను గుర్తించడానికి అక్రిడేషనే ప్రామాణికం అంటే ఏమున్నది ఇప్పుడు రూ.30 వేల రూపాయలో లేక 50 వేల రూపాయలో మనవి కావనుకుంటే ఇనుము స్క్రాప్ దొంగల నుంచి పార్టీ జెండాలు కప్పుకున్న ప్రతీ ఒక్కరి చేతిలో ఆ కార్డు ఉంది.మరి వారందరికీ ఇండ్ల జాగలు ఇస్తారా? అలా ఇస్తే ప్రభుత్వం ఉన్నది ఎందుకు? ఇక కార్పోరేట్ మీడియాల్లో పనిచేసే వారికే ఇండ్ల జాగలు అంటే అసలు ఆ మీడియాలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి? ఎవరికి కొమ్ముకాస్తున్నాయి? అలాంటి మీడియాల హంగులు, ఆర్భాటాలు,కార్యాలయాలు చూసి న్యాయం చేస్తారా? ఇలా అనేక ప్రశ్నలకు ముందుగా ప్రభుత్వం చిత్తశుద్ధితో జవాబులు వెతకాలి.అయితే ఆ చిత్తశుద్ధి ఉందని అనుకోలేం.ఎందుకంటే ప్రభుత్వాలు కొన్ని కార్పోరేట్ మీడియాలు,కొందరు తొత్తు జర్నలిస్టు సంఘాల చేతిలో బందీగా ఉన్నాయి కాబట్టి. ఇప్పుడు మంత్రి పొంగులేటి ప్రకటనను సీరియస్‌గా తీసుకోలేం.ఇలాంటి ప్రకటనలు గతంలో కూడా ఆయన నోటి నుంచి చాలాసార్లు వచ్చాయి.ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రకటనగానే ఉందనే అనుమానం ఉంది.ఒకవేళ అలా కాకుండా చిత్తశుద్ధితో పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే నిజంగా అభినందనీయమే. అయితే ఆ ప్రయత్నం కొందరి మేలు కోసమే చేసేదిగా ఉండకుండా ఓ స్పష్టమైన ప్రామాణికంగా ఉండాలి.ముందుగా ఎవరు జర్నలిస్టు? ఎవరికి అక్రిడేషన్? ఎవరికి ఇండ్ల జాగలు అనేది తేలాలి. అందుకోసం ప్రభుత్వం ఏం చేయాలో అది చేయగలగాలి. అప్పుడే మంత్రి పొంగులేటి ప్రకటనను సీరియస్‌గా తీసుకోవచ్చు.లేదంటే రెండు రోజులపాటు త్వరలో జర్నలిస్టులకు ఇండ్ల జాగలు అంటూ పాడిందే పాటగా పగటి పూట కలలు కంటూ ఆనందపడటానికి మాత్రమే సరిపోతుంది.చూడాలి మరి మంత్రి పొంగులేటి ఈ విషయంలో ఏం చేయబోతున్నారో.

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**
**8074124190**

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ , అక్టోబర్ 24:**తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసిం గ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివా సయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందిం చేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యం లో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురు కావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్ప డిందన్నారు. ఈ పరిస్థితుల్లో సీఎంతో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రి వెల్లడించారు. జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయ పరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు.